జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 6-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 446 పేజీలు: 4 వెల : రూ.7

# చీకట్లో.. కొత్తూరు పీహెచ్‌సీ



* ఇబ్బందులు పడుతున్న రోగులు, వైద్యులు, సిబ్బంది * వైద్యానికి సరిపడా వైద్యులు ఉన్న.. సదుపాయాలు మాత్రం సున్నా * రోగుల గోడును పట్టించుకోని పాలకులు * గతంలో కథనాలు వచ్చినా కన్నెత్తి చూడని ఆసుపత్రి సలహా కమిటీ * పరిశీలనలు, తనిఖీలకే పరిమితమవుతున్న ఎమ్మెల్యే మామిడి * ఎమ్మెల్యే గారు. మా మొర వినాలంటున్న మండలవాసులు









**కొత్తూరు, సెప్టెంబర్ 5 (వార్త):** కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కోసం వచ్చే రోగులు చీకటి కష్టాలు తప్పడం లేదు. గత రెండు రోజులుగా గర్భిణిలు చిన్నపిల్లల వార్డుల్లో కరెంటు సరఫరా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకించి జ్వరాల సీజన్ కావడంతో ప్రతిరోజు 250 నుంచి 300 మంది వరకు ఇక్కడ నమోదవుతోంది. ఆసుపత్రిలో అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కూడా లేకపోవడంపై రోగులతో పాటు వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోవడంతో వారు సైతం చేతులెత్తేస్తున్నారు. కరెంటు పోతే చాలు రోగుల నరకయాతన పడుతున్నారు. ఇప్పటికే ఈ సమస్యను ఆసుపత్రి చైర్మన్‌గా ఉన్న స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి స్థానికులు పలుమార్లు తీసుకువెళ్లారు. పత్రికల్లోనూ కథనాలు వచ్చాయి. ఆసుపత్రి చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే సైతం పలుమార్లు ఇక్కడకు వచ్చి సమస్యలు తెలుసుకున్నారు. తన వ్యక్తిగత నిధుల నుంచైనా కరెంటు సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చేశారు. మామడి గోవిందరావు ఎమ్మెల్యే కాకముందు ఏదైనా హామీ ఇస్తే చేసి తీరుతారు.. అన్న నమ్మకం ప్రజల్లో ఉండేది. అయితే ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత మారిపోయారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఆసుపత్రి పాలకవర్గం స్పందించి కొత్తూరు పీహెచ్‌సీలో విద్యుత్ సమస్యకు పుల్‌స్టాప్ పెట్టేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఏం చేస్తారో మరి వేచి చూడాల్సిందే.



# దాసుడి దందా!

* మూఢనమ్మకాల ముసుగులో నిలువుదోపిడీ * మామూళ్ల మత్తులో పోలీసులు అంటూ ఆరోపణలు * కేశుపురం వృద్ధుడు హత్యలో బోరుభద్ర దాసుడు అరెస్ట్ * చివరికి కటకటాల్లోకి

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 (వార్త):** శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మాత్రం మూఢనమ్మకాలను విడిచిపెట్టడం లేదు. సంతబొమ్మాళి మండలంలో పలు ప్రాంతాల్లో దాసుడు అని చెప్పుకుంటున్న వారు ప్రజలకు భూత వైద్యం, క్షుద్ర పూజలు చేతబడి (చిల్లంగి) వంటి వాటిపై విశ్వాసాన్ని కలిగించి, భయపెట్టి వారిని నిలువు దోపిడీ చేస్తున్నారు. ఏకంగా హత్యలకు సైతం పురమాయిస్తున్నారు. అమాయక ప్రజల నమ్మకాన్ని ఆసరా చేసుకొని దాసుడులు కోట్లలో దండుకుంటున్నారు. మండలంలో ఎన్నోసార్లు దాసుడుల బాగోతం బట్టబయలైనప్పటికీ పోలీసులు అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

బోరుభద్ర హనుమంతు నాయుడుపేట ( పోతునాయుడుపేట) లో దాసుడులు వారంలో సోమ గురు, శనివారాలు మూడు రోజులు పతి పూజల పేరిట దోచుకుంటున్నా.. ఫిర్యాదు లేదని పోలీసులు పట్టించుకోవడం లేదు. దీంతో దాసుడి ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నారు. సంతబొమ్మాళి, నౌపడా పోలీస్ స్టేషన్లకు పోతునాయుడుపేట దాసుడు నుంచి ప్రతినెలా మామూళ్లు వెళుతున్నట్టు దాసుడి అనుచరులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇటీవల బోరుభద్ర దాసుడు పలాస మండలంలో కేసుపురం గ్రామంలో పూజలు చేయడంతో పాటు ఓ వృద్ధుడి హత్యకు కారణమయ్యాడు. వృద్ధుడు ఉంగ రాము హత్య కేసులో ఎనిమిది మంది నిందితులతో పాటు బోరుభద్ర దాసుడును కూడా పలాస పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే గతంలో ఇలాంటివి ఎన్నో జరిగినప్పటికీ పలాస మండలంలో రాము హత్య బయటకు రావడంతో దాసుడు చివరికి కటకటాలపాలయ్యాడు. ఇకనైనా ఇటువంటి వారిపై పోలీసులు తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.





## 427 బస్తాల పీడీఎఫ్ బియ్యం పట్టివేత

**కొత్తూరు, సెప్టెంబర్ 5 (వార్త):** కొత్తూరు మండలం నివగాం గ్రామంలోని ఇప్పిలి గోవిందరావుకు చెందిన శ్రీ సత్య నారాయణ రైస్ మిల్‌లో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎఫ్ బియ్యం పట్టుబడింది. శ్రీకాకుళం విజిలెన్స్ డీఎస్‌ఓ సూర్యప్రకాశ్ రావు తన సిబ్బందితో కలిసి మిల్లులో శుక్రవారం తెల్లవారుజామున జరిపిన తనిఖీలలో ఒక బొలెరో పికప్ వాహనంలో 58 బస్తాలు , మరొక వాహనంలో 68 బస్తాల పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకు న్నారు. అలాగే మిల్లులో మరో 301 పీడీఎఫ్ రైస్ బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తూరు మండలంలో పీడీఎఫ్ రైస్ అక్రమ రవాణా విచ్చలవిడిగా జరుగుతోంది. సంబంధిత అధికారులు కళ్లుగప్పి ఒడిశాకు తరలిస్తున్నారు. ద్విచక్ర వాహనా లపై కూడా రోజూ పెద్ద ఎత్తున బియ్యం తరలిపోతోంది. ఈ తనిఖీలలో కొత్తూరు డీటీ భీమారావు, వీఆర్వోలు రాజగోపాల్ పాల్గొన్నారు.

## నారాయణపురంలో భల్లూక బీభత్సం



**మందస, సెప్టెంబరు 5(వార్త):** ఉద్దానం ప్రాంతమైన నారాయణపురం ప్రాంతంలో ఎలుగుబంటి బీభత్సం సృష్టించింది. నారాయణ పురం పంచాయతీలో పట్టపగలే ఎలుగుబంటి తిరుగుతూ స్థానికులకు భయపెట్టింది. ఇదే గ్రామానికి చెందిన గౌరకల పాపారావుపై దాడి చేసి గాయపరిచింది. పాపారావు జీడి, కొబ్బరి తోటలకు వెల్లి తిరిగి ఇంటికి వస్తుండగా ఎలుగుబంటి హఠాత్తుగా దాడి చేసింది. గాయాల పాలైన పాపారావును హరిపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఉద్దానం ప్రాంతంలో ఇటీవల ఎలుగుబంట్ల సంచారం ఎక్కువైంది. రైతులు, ప్రజలు వ్యవసాయ ఎలుగుబంట్లు బెడదతో తీవ్ర భయాందోళన గురవుతున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పాపారావుకు సన్మానం

**మందస, సెప్టెంబరు 5(వార్త):** స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా ఎంపికైన ముడిమించి పాపారావుకు సన్మానం జరిగింది. మందస మండంలోని లొహరిబంద పంచాయతీలో మొట్టమొదటిగా పాపారావు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన పాపారావు కృషి, పట్టుదలతో చదివి ఉద్యోగం పొందారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రాపాక శేషగిరిరావు, పీఎంసీ బద్రి కోదండరావు, గొరకల పాపారావు, హెచ్ఎం ఉమా మహేశ్వరరావు, ముడిమించి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గురువుని గౌరవించడం మన బాధ్యత

**-ఎమ్మెల్యే కూన రవికుమార్**

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 5(వార్త):** చిన్నకాగితాపల్లి పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువు తిరుమలరావు నిర్మించిన అంబేద్కర్‌విగ్రహాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పూజోత్సవం నాడు ఈ పాఠశాలలో గురువులతో గడిపే అవకాశం రావటం ఆనందకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి వసతులు కల్పిస్తున్నామని, ఈ సౌకర్యాలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. బాల బాలికల సంబంధించి అసంపూర్ణంగా ఉన్న మరుగు దొడ్లను ప్రత్యేక నిధులు ద్వారా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రహరీ నిర్మాణం త్వరితగతిన పూర్తిచెయ్యాలని ఆదేశించారు. ముప్పై మంది గురువులను సన్మానించే అవకాశాన్ని కల్పించిన గురువు తిరుములకు ధన్యవాదాలు తెలియజేసారు. ఉపాధ్యాయ బృందానికి నమస్కారాలు తెలియచేసారు.

కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాలా సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి



బాలారాజు, జిల్లా తూర్పు కాపు సాధికారితా సంఘం అధ్యక్షులు పల్లి సురేష్, మండల టీడీపీ అధ్యక్షులు అంబల్ల రాంబాబు, యువత అధ్యక్షులు దవల సింహాచలం, ఎస్.సి సెల్ అధ్యక్షులు ఇల్లాకల ప్రభాకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు పెడాడా మనమ్మ, పాఠశాల విద్యాకమిటి అధ్యక్షులు అరసవెల్లి సన్యాసి రావు, యారాగం టీసీ చైర్మన్ వెలమల రమేష్ మండల టీడీపీ నాయకులు కిల్లి సిద్దార్ధ, కోర్ను సూర్యనారాయణ, నూక కోటేశ్వరరావు, వాడవలస వెంకటేశం, కూటికుప్పల కోటేశ్వరరావు ,రావాడ రాము.గోవిందరావు నాగభూషణం తవిటినాయుడు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయని బృందం, విద్యార్థిని విద్యార్థులు, పలువురు కూటమి నాయుకులు, కార్యకర్తలు పాల్గున్నారు.



## పుచ్చపాడులో రూ.60వేలు పలికిన వినాయక లడ్డు

**మందస, సెప్టెంబరు 5(వార్త):** పితాతొలి పంచాయతీ పుచ్చపాడు గ్రామంలో వినాయక నవరాత్రులు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా కమిటీ ఆర్గనైజర్ అంపోలు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఈ ప్రసాదాన్ని అంపోలు ఈశ్వరరావు, సుజాత దంపతులు అందించారు. లడ్డును మట్ట కృష్ణమూర్తి, శేషమ్మ దంపతులు రూ.60వేలకు దక్కించుకున్నారు. కాగా, శ్రీచక్రపెరుమాళ్ భక్తిరంజని ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంకీర్తనల కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం సాగిందని కమిటీ సభ్యులు అంపోలు కిరణ్ కుమార్, శిష్ట బాలకృష్ణ, బాడ నరేష్, యవ్వారి వెంకట్ తెలిపారు.

## తెట్టంగిలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ'



**వీరఘట్టం, సెప్టెంబరు 5(వార్త):** చంద్రబాబును నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరుతూ తెట్టంగి గ్రామంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పొట్నూరు. లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం బాబు ష్యూరిటీ .. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నమునాయుడు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పొట్నూరు పరిసినాయుడు, సర్పంచ్ ప్రతినిధి అలజంగి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్‌షోర్ పూర్తయితేనే అప్పయ్యదొరకు నిజమైన నివాళి

**-సాగునీటి వనరుల సద్వినియోగానికి పాలకులు దృష్టి సారించాలి**

**-మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**

**పలాస, సెప్టెంబరు 5(వార్త):** రైతాంగ పోరాటాలకు పురిటి గడ్డ అయిన పలాస ప్రాంతంలో అన్నదాతల సాగునీటి అవసరాలలో భాగమైన ఆఫ్ షోర్ ప్రాజెక్టు అంకితమిచ్చినప్పుడే దివంగత నేత హనుమంతు అప్పయ్యదొరకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గలో దొర మార్గ్ వద్ద ఆయన విగ్రహానికి డాక్టర్ అప్పలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హనుమంతు విజయ్



కుమార్ దొర, హనుమంతు వెంకట్రావు మాస్టర్, వైఎస్ఆర్సిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దిబోయిన గురునాథ్ యాదవ్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు, వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, పలాస-కాశిబుగ్గ పురపాలక సంఘం వైస్ చైర్మన్ మీసాల సురేష్, వైసీపీ సీనియర్ నేత నందిగాం మాజీ జడ్పిటిసి కింతలి ధర్మారావు, వైయస్సార్సీపి స్థానిక కౌన్సిలర్లు సనపల సింహాచలం, జొన్న నిర్మల సత్యం, పిచ్చుకల అజయ్, సవర సోమేశు,, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సుజాత గౌరీ త్యా డి, రోనంకి శ్రీనివాస్, మందస మండల వైసీపీ నేతలు దుంపల లింగరాజు, వాయిల పల్లి శివాజీ, బమ్మిడి ధర్మారావు, జొన్న హరికృష్ణ, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ యాదవ్, వైసిపి పలాస పట్టణ ఉపాధ్యక్షులు నర్తు వెంకటరమణ యాదవ్, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రతినిధి యాళ్ల సంతోష్, వైఎస్ఆర్సిపి పలాస రూరల్ నేతలు పైల అప్పారావు, చింతాడ మాధవరావు, వైఎస్ఆర్సిపి పలాస మండల అధ్యక్షులు దువ్వాడ రవి, ప్రముఖ వ్యాపారవేత్త మల్ల కృష్ణారావు, దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం



**మందస, సెప్టెంబరు 5(వార్త):** మందసలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత సీనియర్ ఉపాధ్యాయులు నగిరి లక్ష్మీనారాయణ, సిద్ధాబత్తుల అప్పారావు, ప్రఫుల్లోకుమార్సాహుతో పాటు ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన నీలకంఠ నల్లలకు ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి బండారు మోహనరావు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాయిలపల్లి నారాయణరావు, కొత్తపల్లి మోహనరావు, నీలకంఠ నల్ల, కొర్ల పాపారావు, గుంట చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# కోసంగిపురంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**పలాస, సెప్టెంబరు 5(వార్త):** కోసంగిపురంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. గురువారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో రోజువారి శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా పలు వార్డులలో కమిషనర్ పర్యటించారు. 9వ వార్డు నీల్ కమల్ జంక్షన్లో గల ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్ల ప్రాంగణాన్ని పరిశీలించి, ఆ స్థలంలో జరిగిన ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను గుర్తించి, సర్వే చేసి నివేదికను ఇవ్వాల్సిందిగా టౌన్ సర్వేయర్ ను ఆదేశించారు. 3వ, వార్డు పద్మనాభపురం, శివాజీ నగర్ కాలనీలలో కూడా పర్యటించి, అక్కడి సమస్యలను నిశితంగా పరిశీలించి, కాలనీలలో రోడ్లకి ఇరువైపులా ఉన్న జంగిల్ను క్లియర్ చేసి, శానిటేషన్, వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు 2వ, వార్డు కోసంగిపురంలో విస్తృతంగా పర్యటించగా అక్కడి ప్రజలు, అంతర్గత సిమెంట్ రోడ్స్, జాతీయ రహదారి



16 వరకు గ్రావెల్ రోడ్డు కావాలని కోరగా, రోడ్లు కాలువలను త్వరలోనే నిర్మిస్తామని, అదే రకంగా జాతీయ రహదారి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికయ్యే వ్యయ అంచనాలను రూపొందించి, మున్సిపల్ చైర్మన్ బల్ల.గిరిబాబు, శాసనసభ్యులు గౌతు.శిరీషకి నివేదిస్తామని చెప్పారు. ఇంటింటి చెత్త సేకరణ, సెగ్రిగేషన్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మెరుగైన సక్రమ శానిటేషన్కు ప్రజా సహకారం అవసరమని అందువలన అందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## సీసీ రోడ్డు ప్రారంభం

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 5(వార్త):** యారగాంలో సుమారు రూ.18.7 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కూన రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కాసేపు ముచ్చటించారు. స్థానిక మహిళలతో స్త్రీ శక్తి పథకంపై కాసేపు మాట్లాడారు. పలువురు మహిళలు యూరియా కొరతగా ఉందని, ఎకరానికి 75 కేజీలు సరిపోవని రవికుమార్‌కి విన్నవించారు. వెంటనే ఆయన జేసీతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు సరిపడా ఎరువులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూక గణపతి రావు దంపతులకు సీఎంఆర్ఎఫ్ రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీ.సీ.సీ.బీ. చైర్మన్ శివాల సూర్యనారాయణ, ఎంపీడీవో పావని, పల్లి సురేష్, అంబళ్ల రాంబాబు, గురువు తిరుమలరావు, గురువు గోవింద, హెచర్ల తవుడు, రావాడ రాము, రావాడ నాగభూషణం, ధవల సింహాచలం, ల్లాకల ప్రభాకర్, పెడాడా మనమ్మ, అరసవెల్లి సన్యాసి రావు, వెలమల రమేష్, కిల్లి సిద్దార్ధ, కోర్ను సూర్యనారాయణ, నూక కోటేశ్వర రావు, వాడవలస వెంకటేశం, కూటికుప్పల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# బాబోయ్.. దొంగలు

- ❋ మందస మండలంలో వరుస చోరీలు
- ❋ చిన్నదున్నవూరు ఆలయంలో దొంగతనం

**మందస, సెప్టెంబరు 5(వార్త):** దొంగలు మళ్లీ రెచ్చిపోతున్నారు. ఆలయాలను కూడా వదలడంలేదు. మందస మండంలోని ఉద్దాన ప్రాంతమైన దున్నవూరు పంచాయతీ, చిన్నదున్నవూరు గ్రామానికి అత్యంత సమీపంలో ఉన్న పితాలపోలమ్మ ఆలయం తలుపులను విరగ్గొట్టి, రెండు తులాల బంగారంతో పాటు సంవత్సరానికి సంబంధించిన ఆదాయం రూ.40వేలను అపహరించుకుపోయారు. పక్కా ప్రణాళికతో దొంగలు తలుపులకు ఉన్న తాళాలను బలమైన ఇనుపరాడ్లతో విరగ్గొట్టారు. వాస్తవానికి ఆలయ పరిసరాల్లో నిత్యం ప్రజలు తిరుగుతుంటారు. అర్ధరాత్రి వేళ ఈ దొంగతనం చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. వరుస చోరీలతో మండలవాసులు ఉలిక్కిపడుతున్నారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం







# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**పలాస, సెప్టెంబరు 5(వార్త):** మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని పలాస కాశీబుగ్గ జంట పట్టణంలో ముస్లింలు గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమామియా మసీద్ నుంచి మూడు రోజు జంక్షన్ మీదుగా కాశీబుగ్గ బస్టాండ్, శ్రీనివాస లాడ్జి, ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్రవక్త సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్కే భాష, సెక్రెటరీ ఎస్కే బషీర్, సభ్యులు గౌస్, తమిమ్, షాబుద్దీన్, రాజేష్ ఖాన్, అబ్దుల్లా ఖాన్, ఖాసిం, మున్నా, జిలని, బబ్లూ, సయ్యద్ షాహిద్, ఫర్దోష్ ఖాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు.. సమాజ మార్గదర్శకుడు

* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి
* 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**శ్రీకాకుళం, సెప్టెంబర్5 (వార్త):** ఉపాధ్యాయుడు సమాజ మార్గదర్శకుడని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురష్కార ప్రధానోత్సవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. తరగతులకు ముందు, తరువాత కూడా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడం చాలా కష్టమన్నారు. తరగతిలో బాగా ముందున్న, వెనుకబడిన, మధ్యలో ఉన్న విద్యార్థులు ఉంటారు వారందరినీ ఒకతాటిపైకి తీసుకొని రావటం ఎంతో శ్రమించాలన్నారు. తరగతులు చెప్పడానికి ముందుగా పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని ఉపాధ్యాయులు తరగతులకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపిఎస్, ప్రొఫెసర్, శాస్త్రవేత్త, తదితరమైన ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొనుటకు ఒక పునాది ఏర్పాటు చేసే విధంగా వారి దృష్టి మరలేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగం తగ్గించే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. డ్రగ్స్ వాడకం పైన, టివి చూడటం వంటి వాటిపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తే వారు ఇళ్లలో విద్యార్థులను కట్టడి చేస్తారన్నారు. పండగ వాతావరణంలో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భారతీయ సంప్రదాయంలో గురువే దైవంగా భావిస్తామన్నారు. ఉపాధ్యాయులకు గుర్తింపు, గౌరవం, నూతన వనరులను అందించడం మన బాధ్యతన్నారు. ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని ప్రతీ ఉపాధ్యాయుడు బోధించగల వాతావరణం ఏర్పడాలని ఆకాంక్షించారు. శ్రీకాకుళం శాసన సభ నియోజకవర్గంలోని 4 వేల 600 మంది ఉపాధ్యాయులను సన్మానించినట్లు చెప్పారు. ఇప్పుడున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలన్నదే మా సంప్రదాయమన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే ఉద్యోగం కాదని, బాధ్యతని చెప్పారు. ప్రతీ పౌరుడు మంచి బాధ్యత గల పౌరుడుగా, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా సమసమాజ స్థాపనకు ఉపయోగపడే విధంగా తయారు చేయాల్సిన పూర్తి బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతీ విద్యార్థి ఒక మొక్కను నాటడం, పరిరక్షించడం వంటివి చేసేలా ఉపాధ్యాయులు చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలకు తావివ్వకుండా ఉపాధ్యాయుల స్థాయిలో విద్యా బోధన, నాణ్యమైన విద్యా నిర్వహణ ఉంటుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతీ విద్యార్థికి 13 వేల రూపాయలు ఒక ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి కూటమి ప్రభుత్వం అందించిందని తెలిపారు. స్కూల్ హైజనిక్ కింద రెండు వేల రూపాయలు ఇవ్వడం జరిగినట్లు వివరించారు. ఇన్‌చార్జ్ డిఈఓ రవిబాబు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని చేసుకుంటున్నామని తెలిపారు. ఒక విద్యార్థి జ్ఞానాన్ని వెలికి తీసే వారే ఉపాధ్యాయులన్నారు. జిల్లాలో 60 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని సన్మానించి అవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. డైట్ ప్రిన్సిపాల్ గౌరీశంకర్, సమగ్ర శిక్ష ఎపిసి యస్. శశిభూషణరావు, సాయిప్రసాద్, స్వచ్ఛంద సంస్థ బెజ్జిపురం యూత్ క్లబ్ అధ్యక్షులు ప్రసాదరావు, తదితరులు మాట్లాడారు. కార్యక్రమానికి ముందుగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, అనంతరం జ్యోతి ప్రజ్వలన, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిఈఓ ఎ.రవిబాబు, ఎపిసి యస్.శశిభూషణరావు, డైట్ ప్రిన్సిపాల్ గౌరీశంకర్, ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈఓలు, ఆమదాలవలస మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ గోవిందరావు, మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# బూత్ కన్వీనర్లు అప్రమత్తంగా ఉండాలి

* వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్

**నందిగాం/సంతబొమ్మాళి, సెప్టెంబర్5 (వార్త):** ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు విషయమై బూత్ కన్వీనర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజ క వర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ కోరారు. నందిగాం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగ నున్న దృష్ట్యా ఓటర్ల చేర్పులు మార్పులపై దృష్టి సారించాలని సూచించారు. తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వా త రైతంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, టెక్కలి నియోజ కవర్గం లో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడి ఉందని అన్నారు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదో తేదీన టెక్కలిలో జరుగు రైతు ర్యాలీ, ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. యూరియా కోసం గ్రామాల్లో ఇబ్బంది పడు తున్న రైతుల పక్షాన పోరాటం సాగించి రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తొమ్మిదో తేదీన అందరు రైతులతో కలిసి నిర్వ హిం చే ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ మూర్తి మండల పార్టీ అధ్యక్షులు తమరి ఫల్గుణరావు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎర్ర చక్రవర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్య దర్శి కూరమాణ బాలకృష్ణారావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, నియోజ కవర్గ, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# వైసీపీ హయాంలోనే పలాస అభివృద్ధి



**పలాస, సెప్టెంబరు 5(వార్త):**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పలాస అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి డాక్టర్ అప్పల రాజు అన్నారు. శుక్రవారం ఆయన కాశీబుగ్గలో విలేకరులతో మాట్లాడారు. రూ.250కోట్లతో కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. రైల్వే వంతెన పనులు కూడా 75% పనులు జరిగాయని తెలిపారు. రెవెన్యూడివిజన్ తెచ్చామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్డు విస్తరణ పనులు చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుందన్నారు. పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగింది కాబట్టే జిల్లాగా రూపాంతరం చెందుతుందని అన్నారు. రెవెన్యూ డివిజన్ లో ఉన్న మౌలిక వసతులు ఉపయోగించుకొని పలాస జిల్లాగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్ల ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు.



## 13 మంది ఉపాధ్యాయులకు అవార్డులు

**వీరఘట్టం, సెప్టెంబరు 5(వార్త):** మండలంలోని 13 మంది ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి టీచర్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో వారిని ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు డి. గౌరునాయుడు, ఆర్. ఆనందరావు లు మాట్లాడుతూ. రాధాకృష్ణన్ విశిష్టమైన సేవలతో ఉపాధ్యాయ స్థానానికి గౌరవభావాన్ని తీసుకువచ్చారని,ఆయన ఒక తత్వవేత్తగా భారతీయ సంస్కృతిని, జ్ఞాన సంపదను ప్రపంచానికి పరిచయం చేశారని వారు అన్నారు. భారత ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ, ఆయన చేసిన విద్యా సేవలు చిరస్మరణీయమని వారు గుర్తుచేశారు. మండల స్థాయి అవార్డులు అందుకున్న వారిలో బి సూర్యారావు (చే బియ్యమ్మవలస ),వి .అరుణ (ప్రియ వీరఘట్టం రెగ్యులర్), పి. బాల మురళి (ఎం వి పురం), ఎం .ముకుందరావు (కంబర ),ఎం. నరహరి (వీర ఘట్టం కోమటి వీధి), కె.సురేష్ (పివిఆర్ పురం), వి. మల్లేశ్వరరావు(దశమంత పురం),ఎన్. మానస (సంత నర్సిపురం), బి ఆదిలక్ష్మి (వీరఘట్టం బీసీ కాలనీ), బి. శైలజ (వండవ), డి. చంద్రమౌళి (హుస్సేనపురం),ఆర్. దివాకర్ (కంబర వలస), ఆర్ సంగయ్య (బిటివాడ) లు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**పలాస, సెప్టెంబరు 5(వార్త):** పలాస మండలం పాత జాతీయ రహదారి సరియాపల్లి దగ్గర రోడ్డు ప్రమాదం సంభవించింది. పలాస నుంచి ద్విచక్రవాహనంపై కొమర ల్తాడకు వెళ్తున్న కర్ని వెంకట రమణ (35 ) ను ఎదురుగా వస్తున్న లాగేజీ ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కర్ని వెంకట రమణ తీవ్రంగా గాయ పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రుడిని 108లో పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తర లించారు. కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అప్పయ్య దొర ఆశయాల సాధనకు కృషి



**పలాస, సెప్టెంబరు 5(వార్త):** రాజకీయాలను శాసించే మహా రాజకీయ భీష్ముడు హనుమంతు హనుమంతు అప్పయ్య దొర 11వ వర్ధంతి కార్యక్రమాన్ని అధికార ప్రతిపక్ష నేతలు ఘనంగా జరిపారు .ఈ సందర్భముగా అప్పయ్య దొర విగ్రహానికి ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు జనసేన నేత డాక్టర్ దుర్గారావు సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ,అప్పయ్య దొర అభిమానులు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా వచ్చి పలాస నియోజకవర్గానికి అప్పగిదొర చేసిన అప్పయ్య దొర చేసిన సేవలు విగ్రహానికి పూలమాలలు వేసి అప్పయ్య ద్వారా చేసిన సేవలు అప్పయ్య దొర అమరహే అంటూ నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో హనుమంతు మురళీ మోహన్, వీరఘట్టపు వెంకట రావు, బీజేపీ నేతలు లక్కోజీ ధర్మా రావు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి సత్కారం

**పలాస, సెప్టెంబరు 5(వార్త):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజ మహో త్సవ సందర్భంగా గురువులకు, ప్రభుత్వ ఆసుపత్రి ఉత్తమ సూపరింటెండెంట్ కి గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్బంగా పలాస – కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 మంది 10 టాపర్స్ ని 2,000 రూపాయలు కాష్ ప్రైజ్ సర్టిఫికెట్స్ అందజేశారు. 8 మంది సీనియర్ ఉపాధ్యాయులుని సత్కరించారు. పలాస ప్రభుత్వ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ గా ఉత్తమ సేవాలాందిస్తున్న, జిల్లా స్థాయిలో ఉత్తమ డాక్టర్ గా రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చేనాయుడు చేతులు మీదుగా సత్కారం పొందిన లయన్ డాక్టర్ తమ్మినాన పాపినాయుడుకి లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ ప్రెసిడెంట్ సిందిరి మధు, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ ఎన్. అప్పారావు, పైల, జవహర్, దువ్వాడ ఉమా మహేశ్వర రావు, టి వై రెడ్డి, సుడియా సత్యన్నారాయణ, హెచ్ వై దొర, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 5(వార్త):**జ్ఞాన భారతి సీనియర్ సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల సెక్రటరీ,సీఈఓ జోహార్ ఖాన్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్,పాల్గొన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులు డాక్టర్ మట్టా శ్రీనివాస్, వెచ్చా రాము, కరుణ్, ప్రదీప్, ప్రవీణ్ తదితరులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ సభకు స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి గారు అధ్యక్షత వహించారు. కోలాటం గురువు ధనుంజయ రెడ్డి ని సత్కరించారు. స్కూల్స్ సెక్రటరీ డి. ఇందిరా రెడ్డి ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో రొంప బ్రాంచ్ డైరెక్టర్ పుష్పరాజు రెడ్డి స్కూల్ మేనేజర్ కె. సి. పూరి, రొంప బ్రాంచ్ హెడమిస్టర్ రేవతి ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శ్రీధర్, శంకర్, శాంతి, రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, యశోద, మీనా, స్నేహ, పార్వతి, ప్రమీల, శిరీష, సరోజినీ, రవి, కృష్ణ, మేగనాథ్, బాబీ, తనుజ ఇంట్రాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రెటరీ హర్షవర్ధన్ యస్. పి. యల్స్ జిహారిక, యువశ్రీ తదితరులు పాల్గొన్నారు. 21 వ వార్డు లో కాళ్ల జయ దేవ్ ఆధ్వర్యంలో అంగన్ వాడి కార్యకర్తలు కు సన్మానించారు.

ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కరణం నాయుడు , ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ శివశంకర్ ని గురు దివాస్ సందర్భంగా ఏజెంట్ మిత్రుల సమక్షంలో సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్స్ కరగాన వాసు మరియు వినయ్, ఎల్ఐసి ఆఫీసర్ రమణ, ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపిపి బోర పుష్ప ఎం ఈ ఓ అప్పారావు విశ్వనాధ్ లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవమ్ శుభ సందర్భంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ సంస్థ అధ్యక్షులు చిన్నా గురు స్వామి జయలక్ష్మి దంపతులకు డాన్స్ టీచర్స్ కావ్య. శైలు. పూజ. జయలక్ష్మి. శ్వేతా రాణి. జాగృతి. కుమారి. శ్రీ దీక్షిత. యజ్ఞనంద తదితరులు సత్కరించారు.

కవిటి మండలం ముత్యాల పేట అమృత వర్షిని సమేత మృత్యుంజయ స్వామి ఆలయంలో వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఒక 40 మంది పిల్లలకు కూచిపూడి శిక్షణ ఇస్తున్నారు. చిన్న గురుస్వామికి డాన్స్ టీచర్స్ శైలు జయలక్ష్మి లకు అక్కడ చిన్నారులు వారి తల్లిదండ్రులు ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ మాస్టర్ సత్కరించారు.



# రైతు బాంధవుడు అప్పయ్యదొర

**పలాస, సెప్టెంబరు 5(వార్త):** రాజకీయాలలో విలువల గురించి మాట్లాడితే హనుమంతు అప్పయ్య దొర నిలువుటద్దంగా నిలవడమే కాక ఉద్దాన ప్రాంతానికి రైతు బాంధవుడు అని పలాస బికాశిబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు, ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) సంయుక్తంగా పేర్కొన్నారు. దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర 11వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పలాసలో హనుమంతు అప్పయ్య దొర విగ్రహానికి చైర్మన్ బల్ల గిరిబాబు, దువ్వాడ శ్రీధర్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దివంగత నేత హనుమంతు అప్పయ్య దొర కుమారుడు హనుమంతు విజయ్ కుమార్ దొర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బల్ల గిరిబాబు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో విలక్షణ నేతగా, రాజకీయ విలువలకు పెద్ద పీట వేస్తూ.. సంపన్న రైతు కుటుంబం నుంచి వచ్చినప్పటికీ పలాస ప్రాంత రైతాంగం ప్రయోజనాల కోసం నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఒప్పించి శివారు ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు మహేంద్ర తనయ నదీ జలాలు ఉపయోగపడేటట్లు ఆఫ్ షోర్ ప్రాజెక్టు మంజూరుకు అహర్నిశలు శ్రమించి సాధించిన అపర భగీరథు డు అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త తంగుడు వీర్రాజు, డబ్బిరు నాగు, గొర్లె వేణు, మరడ భాస్కర్ రెడ్డి, పైల కృష్ణమూర్తి, వల్లభ వైకుంఠరావు, కూన హేమాచలం, దొరా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోహారిబందలో జిల్లాస్థాయి పరుగుపందెం పోటీలు

**మందస, సెప్టెంబరు 5(వార్త):** వినాయక ఉత్సవాల్లో భాగంగా లొహరిబందలో జిల్లాస్థాయి ఐదు కిలోమీటర్ల పరుగుపందెం పోటీలు నిర్వహించారు. మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన లొహరిబంద గ్రామానికి చెందిన సైనికులు, మాజీ సైనికులు, ప్రజల సహకారంతో నిర్వహించారు. యువతీ, యువకుల విభాగాలను ప్రత్యేకంగా నిర్వహించారు. యువకుల విభాగంలో బి.మహేశ్, బురిడి మహేశ్, సీహెచ్ బాలకృష్ణ, వై.శ్యాం, ఎం.శశిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ బహుమతులను గెలుచుకున్నారు. వీరికి రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు, రూ.1000లు, రూ.500లతో పాటు షీల్డ్ ను అందజేశారు. అదేవిధంగా యువతుల విభాగంలో ఆర్.పార్వతి, జి.శిరీషా, వి.నికిత, నందినిసాహు,



సీహెచ్ వర్షిత గెలుపొందారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసిన కార్యక్రమంలో బహుమతులు అందించిన దాతలు, యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాడాన రాజుకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం



**పోలాకి, సెప్టెంబరు 5(వార్త):** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడూరు నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బాడాన రాజు కు అంబేద్కర్ ఆడిటోరియం శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్, స్థానిక శాసనసభ్యులు గొండు శంకరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్. శశిభూషణ్ రావు మరియు అధికారుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. వినూత్న బోధనా పద్ధతుల ద్వారా ప్రభుత్వ పాఠశాల బలపేతానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. రాజుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు జి. శాంతి, పాగోటి రామకృష్ణ, టి.వి రమణమూర్తి, శ్రీనివాస పట్నాయక్, కేశవ రావు, మక్కా శ్రీనివాసరావు, గుణ శేఖర్, పోలాకి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు చింతాడలక్ష్మణరావు, శాసపు శివ దేవి, టి.లోకేశ్వర రావు, కె.రాజేశ్వర రావు, పల్లి మోహన్ రావు, కిరణ్ కుమార్, పి.ఉమా భాస్కర రావు , వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు హర్షం వెలిబుచ్చారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మందస, సెప్టెంబరు 5(వార్త):** జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న గున్న రాజు, కర్రి సుందరరావులకు ఘనంగా సన్మానం జరిగింది. మందస మండలంలోని బాలిగాం గ్రామానికి చెందిన రాజు అంబుగాం పంచాయతీ లింబుగాంలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఉపాధ్యాయునిగా రాజు అందించిన ఉత్తమ సేవలకు ఈ అవార్డు దక్కింది. అదే విధంగా భేతాళపురం గ్రామానికి చెందిన కర్రి సుందరరావుకు కూడా అవార్డు వరించింది. వీరిని ఆయా గ్రామాల్లో సన్మానించారు. ఉపాధ్యాయులుగా అందిస్తున్న సేవలను కొనియాడారు.




# ఉపాధ్యాయులకు ఆదర్శం సర్వేపల్లి రాధాకృష్ణన్

**-ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**జలుమూరు, సెప్టెంబరు 5(వార్త):** జలుమూరు,నరసన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు జలుమూరు %ూాఎఖ% ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపటి పౌరులను ఉన్నత పౌరులుగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదే అని, సమాజంలో ఉత్తమ స్థానం ఉపాధ్యాయులదే అని మన భవిష్యత్తుకు పునాది వేసేది మన గురువులుదేని, భవితకు బంగారం బాటలు వేసే మహోన్నతు వ్యక్తి ఉపాధ్యాయులు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సమూల మార్పులు తెచ్చి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సత్కారాలు చేసి మెమొంటో ను



అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రోణంకి కృష్ణన్నాయుడు, దామోదర నరసింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి, శిమ్మ చంద్రశేఖర్, జామి వెంకట్రావు గుద్దు చిట్టిబాబు ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, కింజరాపు రామారావు, బోయిన సతీష్ కుమార్, పీస కృష్ణ, బెవర రాము, దుంగ స్వామిబాబు, వెలమల చంద్రభూషణ్, పంచిరెడ్డి రామచంద్రరావు బగ్గు గోవిందరావు, తర్ర బలరాం, మండల పార్టీ నాయకులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఉపాధ్యాయులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించండి

**పలాస, సెప్టెంబరు 5(వార్త):** పెండింగ్ లో ఉన్న అంగన్వాడీల కోర్కెలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి అంగన్వాడీ వర్కర్స్ %డ%హెల్పర్స్ యూనియన్ నాయకులు యం మంజులా కుమారి, బి సునీత లు డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ మహాసభ యం మంజులా కుమారి అధ్యక్షతన శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, మినిట్ ప్రకారం 26 వేలు కనీస వేతనం గ్రాడ్యూటి అమలు, టి ఏ డి ఏ లు, మెనూ చార్జీలు పెంపు వంటి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారానికి పోరాటానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు బి సునీత, కార్యదర్శి యం మంజులా కుమారి కమిటీ సభ్యులు గా పి పద్మావతి, కె సరస్వతి, పి రాజేశ్వరి, బి నిర్మల, యస్ నిర్మల, జి నారాయణి, యం దమయంతి, బొకర సునీత, యు దానమ్మ, కె జ్యోతి డి సునీత, బి చామంతి, ఆర్ భవాని లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నరసన్నపేట అభివృద్ధికి చేయూత అందించండి



**నరసన్నపేట, సెప్టెంబరు 5(వార్త):** నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి చేయూత అందించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గురువారం రాత్రి ఆయన క్యాంపు కార్యాలయంలో కుమారుడు బగ్గు సునీల్తో కలుసుకున్నారు. నియోజకవర్గంలో వనిత మండలం వంతెన నిర్మాణం, బొంతు ఎత్తిపోతల పథకం, రాజుల చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి అందించారు. సీఎం స్పందిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారన్నారు.

## ఈవోఆర్డీకి ఎంపీడీవోగా పదోన్నతి

**నరసన్నపేట, సెప్టెంబరు 5(వార్త):** నరసన్నపేట ఈఓఆర్డీగా విధులు నిర్వహిస్తున్న మొజ్జాడ రేణుకకు ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. తనకు పదోన్నతి కల్పించడం పట్ల శుక్రవారం ఆమె ఆనందం వ్యక్తం చేశారు. 1993లో వీడీవోగా మొదటిసారిగా విధుల్లో చేరానన్నారు. అనంతరం కోటబొమ్మాళి, ఆమదాలవలస, సారవకోటలో ఈవో ఆర్డీగా పని చేసినట్లు చెప్పారు.



## రమణబాబుకు విశ్వసాహితీ కళావేదిక పురస్కారం



**నరసన్నపేట, సెప్టెంబరు 5(వార్త):** ప్రముఖ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ “విశ్వసాహితీ వినాయక చవితి కళావేదిక” సందర్భంగా సమాజ హితం కోరుతూ సామాజిక ఇతివృత్తాలతో కూడిన అంశాలతో వర్ధమాన కవులను ప్రోత్సహిస్తూ నిర్వహించిన “పర్యావరణ పరిరక్షణ మట్టి గణపతి” అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలో నరసన్నపేటకు చెందిన ఉదండ్రావు రమణబాబు టాప్ 20లో విజేతగా నిలిచి విశ్వ సాహితీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతిగారినుండి ప్రశాంశా పత్రం పొందారు. సంస్థ కన్వీనర్ ఈ- వేమన, సంస్థ సభ్యులు మరియు పలువురు అభిమానులు అభినందనలు తెలియచేసారు.

## డాక్టర్ సర్వేపల్లికి కాంగ్రెస్ నేతల నివాళి

**నరసన్నపేట, సెప్టెంబరు 5(వార్త):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఇందిరా విజ్ఞాన్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినా అనంతరం నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మామిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత రాష్ట్రపతి పదవిని చేపట్టి ఆపదవికి వన్నె తెచ్చిన మహానుభావుడు అని ఇతని సేవలకు భారత రత్నా ఇచ్చి ప్రభుత్వం గౌరవించడం ఉపాధ్యాయ లోకానికి గుర్తింపు వచ్చింది అని మామిడి అన్నారు ఈ కార్యక్రమం లో చోడవరం చంద్రశేఖర్ రావు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.



## దసరా నవరాత్రి ఉత్సవాలకు శుభరాట



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 5(వార్త):** గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం ఆవరణలో జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శుభరాట ను శాస్త్రోక్తంగా ఆవిష్కరించారు. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 01 వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. 2న విజయదశమి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శుభరాట ఆవిష్కరించారు.

## యోగా పోటీల్లో శ్రీకాంత్ ద్వితీయ స్థానం




**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 5(వార్త):** మహారాష్ట్ర నాగ పూర్ లో జరిగిన 37 వ జాతీయ యోగసన ఛాంపియన్స్ షిప్ పోటీల్లో శ్రీకాంత్ మహంతి ద్వీతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ద్వారక తిరుమల లో జరిగిన పోటీల్లో సాయి జగదీష్ ప్రథమ స్థానం లో నిలిచారు.

## ఏపీ జేఏసీ అమరావతి జిల్లా పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ కో- చైర్మన్గా గుడివాడ

**శ్రీకాకుళం, సెప్టెంబరు 5(వార్త):** శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ నిర్వహించిన ఉద్యోగ సంఘాల బలోపేతం, ప్రయోజనాలు, పై తదితర అంశాలు క్షేత్రస్థాయిలో తెలియజేస్తూ, ఉద్యోగాల మధ్య ఐక్యత పెంపొందించాలని డివిజనల్ నాయకత్వాన్ని వేస్తూ శ్రీకాకుళం డివిజన్ చదువుల దుర్గాప్రసాద్, టెక్కలి డివిజన్ కార్యవర్గం అనంత శంకర్రావు, పలాస డివిజనల్ ట్రెజరర్ గా నడుపూరు శివ కు ధ్రువీకరణ పత్రం, ఏపీ జెఏసి అసోసియేట్ చైర్ చైర్మన్ ఫణి పేర్రాజు, జిల్లా చైర్మన్ శ్రీరాములు అందజేశారు.




# కొత్తూరులో ఆధ్యాత్మిక ప్రవచనాలు

**కొత్తూరు, సెప్టెంబరు 5(వార్త):** కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దేవాంగుల వీధి వరసిద్ధి వినాయక మండపం వద్ద శుక్రవారం ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం ఘనంగా జరిగింది. దేవాంగుల వీధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో బ్రహ్మశ్రీ యాలాల శ్రీనివాసరావు గురువు గారు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. గురువుగారు జీవన విలువలు, భక్తి మార్గం, సత్సంగం ప్రాముఖ్యతలపై విస్తృతంగా ఉపన్యసించి శ్రోతలకు ఆధ్యాత్మిక ఆహ్లాదాన్ని కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ గురువుగారిని దుషాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆధ్యాత్మిక



జీవనం సమాజానికి మార్గదర్శకమని వ్యాఖ్యానించారు. ఈ వేడుకలో కొత్తూరు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుగారి ప్రవచనాలను భక్తిశ్రద్ధలతో విని ఆనందోత్సాహాలతో గడిపారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546